ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 15-09-2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం దిల్లీలోని యశోభూమిలో సెమికాన్ ఇండియా 2026 ఐదవ ఎడిషన్‌ను ప్రారంభించనున్నారు.

2. భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ , ఇండో-పసిఫిక్ దృక్పథంలో వియత్నాం కీలక భాగస్వామి అని భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు.

3. UPI ద్వారా జరిగే 2,000 రూపాయల వరకు లావాదేవీలపై బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించకూడదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

4. టి20 అంతర్జాతీయ పురుషుల క్రికెట్‌లో బాగంగా ఢిల్లీలో ఈరోజు జరిగే మ్యాచ్ లో భారత్ , ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.

---------------------------------

**PM - SEMICON INDIA**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం దిల్లీలోని యశోభూమిలో సెమికాన్ ఇండియా 2026 ఐదవ ఎడిషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ సదస్సుకు 600 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 300 అంతర్జాతీయ కంపెనీలు , 40కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్, ఎలక్ట్రానిక్స్ ,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, SEMI సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ప్రపంచ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడానికి, ఆవిష్కరణలు, తయారీ, పెట్టుబడులు, ప్రతిభను పెంపొందించడానికి ఇది ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందని ఆ శాఖ తెలిపింది.

మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో కీలకోపన్యాసాలు, ప్యానెల్ చర్చలు ,వ్యూహాత్మక సమావేశాలు ఉంటాయి. సెమీకండక్టర్ తయారీ , ఆధునిక సాంకేతికతలతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చిస్తారు. గ్లోబల్ సెమీకండక్టర్ భాగస్వామిగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి, భాగస్వామ్యాలు, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి భారతీయ, అంతర్జాతీయ కంపెనీలకు ఈ సదస్సు అద్భుత అవకాశాన్ని అందిస్తుందని మంత్రిత్వశాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**PM-RAJASTHAN POLLS**

రాజస్థాన్ పట్టణ స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి విధానాలకు రాజస్థాన్ ప్రజలు మరోసారి పూర్తి మద్దతు ఇస్తున్నారని స్పష్టమైందని ప్రధానమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ విజయం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో కొత్త శిఖరాలకు చేర్చడమే కాకుండా, ప్రతి ఒక్కరి జీవితాల్లో శ్రేయస్సును తీసుకురావడానికి ప్రభుత్వానికున్న సంకల్పాన్ని బలపరుస్తుందని తెలిపారు.

**NSD**

----------------------------

**ఉప రాష్ట్రపతి పర్యటన**

ఈనెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను CRPF డిప్యూటీ కమాండెంట్ వికాస్ మోహన్ సింగ్, CRPF అసిస్టెంట్ కమాండెంట్ జితేంద్ర, ఖైరతాబాద్ జోన్ డీపీసీ శిల్పవల్లి పరిశీలించారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, చర్యలకు సంబంధించి పలు శాఖల అధికారులకు సూచనలు చేశారు. విమోచన దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లో సీపీ రాధాకృష్ణన్

ప్రసంగిస్తారు. ఈ వేడుకల్లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొంటారు.

**DESK**

----------------------------

**JAISHANKAR-INDIA VIETNAM**

భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ , ఇండో-పసిఫిక్ దృక్పథంలో వియత్నాం కీలక భాగస్వామి అని భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన భారత్-వియత్నాం జాయింట్ కమిషన్ 19వ సమావేశానికి సహ-అధ్యక్షత వహిస్తూ ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో వియత్నాం ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. గత మూడేళ్లలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతమయ్యాయని తెలిపారు. వియత్నాం విదేశాంగ మంత్రి లే హోయ్ ట్రుంగ్‌తో జరిగిన సమావేశంలో రక్షణ రంగ సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, అంతరిక్ష రంగం వంటి వివిధ అంశాలపై చర్చించారు. భారత్-వియత్నాం దౌత్య సంబంధాల స్వర్ణోత్సవాల సందర్భంగా వచ్చే ఏడాదిని భారత్-వియత్నాం స్నేహ సంవత్సరంగా పాటించాలని ఇరు దేశాలు అంగీకరించాయి.

**NSD**

----------------------------

**JAISHANKAR-BRICS**

BRICS సదస్సు విజయవంతమైందని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ హర్షం వ్యక్తం చేశారు. చాలా దేశాల అధినేతలు స్వయంగా హాజరుకావడం ద్వారా భారత్ శక్తి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఉగ్రవాద చర్య ఏదైనా అది ఒక నేరపూరిత చర్యేనని BRICS దేశాలు స్పష్టంగా పేర్కొన్నాయని, అంతేకాకుండా పహల్గామ్ దాడిని ఖండించాయని మంత్రి తెలిపారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబించాలని,

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ వైఖరిని BRICS తిరస్కరించిందని డాక్టర్ జైశంకర్ అన్నారు.

**BYTE - JAISHANKAR**

**NSD**

---------------------------

**UPI- PAYMENT**

UPI ద్వారా జరిగే 2,000 రూపాయల వరకు లావాదేవీలపై బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించకూడదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రూపే డెబిట్ కార్డుల ద్వారా చేసే ఈ చెల్లింపులపై ఎటువంటి ఛార్జీలు వర్తించవని, ఈ లావాదేవిలపై బ్యాంక్, సిస్టమ్ ప్రొవైడర్ ఎలాంటి ఛార్జీలు విధించలేరని గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. UPI లావాదేవీలపై నిబంధనలను స్పష్టం చేయడానికి చెల్లింపు ,పరిష్కార వ్యవస్థల చట్టం కింద ఈ మార్పులను ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. వ్యక్తి నుండి వ్యక్తికి జరిగే అన్ని UPI లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. UPI వినియోగదారులపై ఛార్జీలు విధించే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

**NSD**

---------------------------

**NASHA MUKT BHARAT- SOCIAL JUSTICE**

నయా భారత్, నషా ముక్త భారత్ ఉద్యమం ఇప్పటివరకు 34.54 కోట్లకు పైగా పౌరులకు చేరుకుందని సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీరిలో 13.70 కోట్ల మందికి పైగా యువత, 10.64 కోట్ల మంది మహిళలు ఉన్నారని తెలిపింది. 1 లక్ష 67 వేలకు పైగా 'నషా ముక్తి మిత్రులు' ఈ ప్రచారంలో పాల్గొన్నారని మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుధాంశ్పంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా 31.40 లక్షలకు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు.

ఆన్‌లైన్ ద్వారా 10 కోట్లకు పైగా పౌరులను భాగస్వాములుగా చేయడమే మంత్రిత్వ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. నషా ముక్త భారత్ అభియాన్ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల చివరి నాటికి జాతీయ స్థాయి సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

**NSD**

---------------------------

**NHAI-HELPLINE**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి మరింత వేగవంతమైన, మెరుగైన సేవల కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా 1033 హెల్ప్ లైన్‌ను అధునాతన సాంకేతికతతో అప్‌గ్రేడ్ చేయనుందని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. 1033 హెల్ప్ లైన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రియల్ టైమ్ లొకేషన్ ట్రాకింగ్ , స్మార్ట్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్ వంటి ఆధునిక సాంకేతికతలతో పాటు అత్యవసర సమయాల్లో ఆపరేటర్లు కూడా తమ సేవలను కొనసాగిస్తారని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 2018లో ప్రారంభించినా  ఈ  హెల్ప్ లైన్ 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. వైద్య అత్యవసరాలు, అంబులెన్సులు, క్రేన్లు, పెట్రోలింగ్ వాహనాల సహాయం , ఫాస్ట్‌ట్యాగ్ సమస్యలకు ఇది సహాయపడుతుంది.

**NSD**

---------------------------

**IRAN - US CONFLICT**

ఒమన్ తీరంలో, హోర్ముజ్ జలసంధి సమీపంలో పనామా జెండా కలిగిన చమురు ట్యాంకర్‌పై జరిగిన దాడితో  అమెరికా, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి.చట్టవిరుద్ధమైన మార్గాన్ని ఉపయోగించడం వల్ల కలిగే ముప్పుపై ముందే హెచ్చరికలు జారీ చేసినట్లు IRGC పేర్కొనగా అమెరికా సెంట్రల్ కమాండ్ ఖండించింది. గత నెలలో ఇరాన్ క్షిపణి దాడి వల్ల ఈ ట్యాంకర్ నిరుపయోగంగా మారిందని, ఒమన్ తీరంలో ఉన్న సమయంలో ఇరాన్ డ్రోన్ మరోసారి దాడి చేసిందని వెల్లడించింది.మరోవైపు, ఈ నౌకలో 14 మంది భారతీయులు సిబ్బందిగా ఉన్నారని, వారిలో ఒక నావికుడు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

----------------------------

## US ANALYST-BRICS

భారత్ అధ్యక్షతన జరిగిన 18వ BRICS శిఖరాగ్ర సమ్మేళనాన్ని విజయవంతమైనదిగా యూఎస్ విశ్లేషకుడు మైఖేల్ కుగెల్మాన్ అభివర్ణించారు. భిన్న అభిప్రాయాలు గల దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో భారత్ సమర్థతను న్యూఢిల్లీ డిక్లరేషన్ ప్రతిబింబిస్తోందని తెలిపారు. పెరుగుతున్న భారత్ ప్రభావాన్ని, BRICS కూటమి చాటుతోందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ప్రపంచ జనాభాలో సగం, జీడీపీలో 40 శాతం ప్రాతినిధ్యం వహించే 11 దేశాలు ఈ సదస్సులో ఏకగ్రీవంగా న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026ను ఆమోదించాయి. ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీసే ఏకపక్ష సుంకాలపై ఈ డిక్లరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదంపై పోరు, వివాదాల శాంతియుత పరిష్కారం వంటి అంశాలపై సహకారం అందించాలని కోరింది.

పాశ్చాత్య దేశాల ఆర్థిక సంస్థలకు ప్రత్యామ్నాయంగా BRICSను బలోపేతం చేయడంతో పాటు, సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడం ఈ డిక్లరేషన్ ప్రధాన ఉద్దేశమని కుగెల్మాన్ పేర్కొన్నారు.

**NSD**

----------------------------

## EVE - IMD WEATHER

ఈరోజు అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, హర్యానా, చండీగఢ్ , ఢిల్లీలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ తెలిపింది .. అలాగే కేరళ, మాహె, పంజాబ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్ ప్రాంతాలలోనూ ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు మూడు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, జమ్ము కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్‌లలో

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, చండీగఢ్, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ , ఉత్తరాఖండ్‌లలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

**---------------------------**

**REV. EN'S CRICKET**

టి20 అంతర్జాతీయ పురుషుల క్రికెట్‌లో బాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈరోజు జరిగే మ్యాచ్ లో భారత్ , ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 తేడాతో ఆధిక్యంలో ఉంది.

**NSD**

**---------------------------**

**BAIG::MOHAN NP-I**

**14.09.2026**

**PM - SEMICON INDIA**

Prime Minister Narendra Modi will inaugurate the fifth edition of SEMICON India 2026 at Yashobhoomi, New Delhi, **on Thursday**. The event will bring together over 600 exhibitors, 300 international companies, and delegations from more than 40 countries. The exhibition will feature six country pavilions, twelve State Government pavilions, and a dedicated Startup Pavilion.

SEMICON India is India's premier semiconductor conference and exhibition, jointly organised by the India Semiconductor Mission, the Ministry of Electronics and Information Technology, and SEMI. It serves as a flagship platform for bringing together the global semiconductor and electronics

ecosystem, advancing collaboration, innovation, manufacturing, investment, and talent development. The three-day conference programme will feature high-level keynotes, panel discussions, and strategic sessions, focusing on emerging trends and critical areas across the semiconductor and electronics ecosystem, including semiconductor manufacturing and technology. The event provides a key opportunity for Indian and international companies to explore partnerships, investment opportunities, technology collaborations, and supply-chain linkages, further strengthening India's position as a trusted global semiconductor partner.

**<><>DIPENDRA/PIB/ X/0250**

**BAIG: MS NP-I 14.09.2026**

**PM-RAJASTHAN POLLS**

Prime Minister Narendra Modi has expressed gratitude to the people of Rajasthan following the BJP's victory in the urban local body elections.

In a social media post, the Prime Minister said, the party's win is a testament to the triumph of truth over the echo of lies. Mr Modi said, the people of Rajasthan have once again made it clear that they fully support the policies of good governance and development under the double-engine government. This this will not only propel the state to new heights of progress but also strengthen the Government’s resolve to bring prosperity to the lives of every individual, he added.

**<><>RISHU/PRIYA/2234 HRS**

**SJ::DIVYA**

**MP-II**

**15.09.2026**

**IRAN - US CONFLICT**

The United States and Iran are disputing each other’s accounts over an attack on the Panama-flagged oil tanker El Gaia off the coast of Oman, near the Strait of Hormuz. Iran’s Revolutionary Guard, in a statement carried by Iranian media, says the tanker hit naval mine while trying to pass through what they call a restricted area south of the Strait. The IRGC says the vessel caught fire and was engulfed in flames. It said warnings had previously been issued about the dangers of using what it described as an “illegal passage.” However, the US Central Command has rejected this account. CENTCOM

says the tanker was first hit by an Iranian missile last month and rendered inoperable and that it was struck again by an Iranian drone this weekend, while the ship sat in waters off the coast of Oman. The Ministry of External Affairs (MEA) India had on Sunday stated that the vessel was carrying 14 Indians among its crew, of which one seafarer had been missing.

**MANISH SHIVA/ DUBAI/ MAIL/ 0350 HRS.**

**SJ** **MP-II**

**15.09.2026**

**US ANALYST-BRICS**

US-based analyst has described India's hosting of the 18th BRICS Summit as a success, saying the substantive New Delhi Declaration reflects New Delhi's ability to build consensus among countries with differing views. Michael Kugelman, a Senior Fellow for South Asia at the Atlantic Council, said the declaration reflects India's growing convening power and the increasing appeal of the BRICS grouping. The two-day summit, held in New Delhi under India's chairmanship, concluded on Sunday. BRICS comprises 11 major emerging economies, representing nearly half the world's population and around 40 per cent of global GDP. The BRICS countries unanimously adopted the New Delhi Declaration 2026 on Saturday, with Russian President Vladimir Putin and Chinese President Xi Jinping among the leaders attending. The declaration expressed serious concern over unilateral tariff and non-tariff measures, saying they distort global trade and violate World Trade Organisation rules. It also stressed the need for cooperation on terrorism, conflict prevention and the peaceful resolution of disputes. Mr Kugelman said the declaration seeks to boost trade among BRICS nations and strengthen the grouping as an alternative to Western-led economic and financial institutions. He added that the push for greater intra-BRICS trade showed the bloc's ability to deliver substantive measures for economies facing tariffs and sanctions linked to the Trump administration's trade policies.

**CB/ SWATI/PTI/0439**

**BISHAL** **EP-I**

**14.09.2026**

**EVE - IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Haryana, Chandigarh and Delhi

tomorrow. Similar Weather Conditions are also expected to prevail over Kerala, Mahe, Punjab, South Interior Karnataka, Sub Himalayan West Bengal, Sikkim,Tamil Nadu, Puducherry and Karaikal for tomorrow.

The Met Department said that thunderstorms and lightning conditions will continue over Andaman and Nicobar Islands, Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha and Rajasthan during the next two to three days. Similar Weather Conditions are also expected to prevail over Andhra Pradesh, Arunachal Pradesh, Chhattisgarh, Gujarat, Haryana, Chandigarh, Lakshadweep, Madhya Pradesh,Uttar Pradesh and Uttarakhand for tomorrow.

**<><>NITIKA/ANUPAM/1925HRS**

**SJ MP-II 15.09.2026**

**REV. EN'S CRICKET**

In Men's Cricket, India will take on Afghanistan in the second T20 International at the Arun Jaitley Stadium in Delhi today. The match will begin at 07:30 PM Indian Standard Time. India lead the three-match series one-nil after a convincing seven-wicket win in the opening match **on Sunday.** Despite the early loss of Sanju Samson, Abhishek Sharma played a blistering innings of 82 off 32 balls, supported by Ishan Kishan’s 42 as India chased down target of 157 set by Afghanistan for the loss three wickets in 13.4 overs. Earlier, put into bat, Afghanistan posted 156 runs for the loss of eight wickets in their stipulated 20 overs.

The third match of the series will be played at the same venue on Thursday. <><><>

**CB/SWATI/NET/0443**

**SJ MP-I**
**15.09.2026**
**NHAI-HELPLINE**

National Highways Authority of India (NHAI) will upgrade its existing 1033 National Highway Helpline with advanced technology to provide faster and better assistance to people travelling on National Highways. The Ministry of Road Transport and Highways said that the upgraded 1033 helpline will use technologies such as Artificial Intelligence, real-time location tracking and smart emergency-response systems. These improvements will help the 1033 helpline identify the location of callers,

understand calls in different Indian languages and send the right assistance to the location more quickly. The Ministry said that human operators will continue to play an important role, especially in emergencies where human judgment and decision-making are essential. The 1033 helpline was introduced in 2018 and is available 24 hours a day, seven days a week. It helps National Highway users with medical emergencies, vehicle breakdowns, assistance from ambulances, cranes and patrol vehicles and Toll plaza and FASTag-related issues. The helpline currently covers more than 1.46 lakh kilometre of National Highways and provides assistance in multiple languages.

**<><>CB/RISHU/PRIYA/0454/HRS**

**SJ**
**MP-I**
**15.09.2026**
**JAISHANKAR-INDIA VIETNAM**

External Affairs Minister Dr S Jaishankar has said that Vietnam is a key partner in India's Act East Policy, in Vision MAHASAGAR, and in its outlook of the Indo-Pacific. The Minister said this while co-chairing the 19th session of the India-Vietnam Joint Commission on Trade, Economic, Scientific and Technological Cooperation in New Delhi.

Dr Jaishankar said that Vietnam is an important partner in the framework of its Comprehensive Strategic Partnership with the ASEAN. He said that the meeting is an opportunity to review the implementation of the commitments which have been made and to translate the political momentum at the highest level into concrete, tangible outcomes for its peoples. The Minister noted that the bilateral ties between India and Vietnam have progressed significantly since the previous meeting of the Joint Commission held three years ago.

Dr Jaishankar's meeting with Minister of Foreign Affairs of Vietnam Le Hoai Trung, reviewed the full spectrum of bilateral relations under the India-Vietnam Enhanced Comprehensive Strategic Partnership. The two sides exchanged views on regional and global developments of mutual interest and reaffirmed their commitment to closer cooperation and coordination in regional and multilateral fora.

The meeting identified the way forward on deepening ongoing defence and security collaboration, including through co-production of Indian defence items, expanding trade, investments and mutually beneficial supply chains,

market access for Indian marine and agricultural products and pharmaceuticals, financial, port and air connectivity, opportunities in nuclear energy and space sector, capacity building, and people-to-people ties. They also agreed to observe next year as the Year of India-Vietnam Friendship to mark 55 years of diplomatic ties. They welcomed Vietnam's engagement under India's Indo-Pacific Oceans Initiatives.The Ministers expressed satisfaction at the upward and growing trajectory of bilateral relations.

The Ministry said that Vietnam is a key pillar of India's Act East Policy, rooted in deep civilisational linkages. It added, the India-Vietnam Enhanced Comprehensive Strategic Partnership continues to grow from strength to strength across established and new areas of cooperation.

**<><>CB/ISHU/ANUPAM/0506/ HRS**

**SJ** **MP-I**
**15.09.2026**
**UPI- PAYMENT**

The government has announced that banks cannot impose any charges on Unified Payments Interface (UPI) transactions of up to 2,000 rupees.

According to a government gazette notification no charges can be imposed on such 2,000 rupees payments made through RuPay-powered debit cards either.

The notification said no bank or system provider can impose any direct or indirect charge on a person making or receiving payments through these modes.

The Finance Ministry notified the changes under the Payment and Settlement Systems Act to clarify the rules around charges on UPI transactions.

The notification specifically categorised RuPay-powered debit cards and UPI transactions of up to 2,000 rupees as "electronic modes of payment".

Last month, the government clarified that consumers will not be charged for making payments through the Unified Payments Interface (UPI), while any future merchant discount rate (MDR) will be limited to select transactions

above a specified threshold.

The Finance Ministry said that all person-to-person (P2P) UPI transactions will continue to remain free and there will be no blanket MDR on merchants.

The government further added that such charges would be significantly lower than the MDR applicable to debit or credit card transactions.

The clarification comes amid debate over a recent amendment to the Payment and Settlement Systems Act, 2007, with concerns being raised about the possibility of charges being imposed on UPI users.

**IANS/0521/HRS**

**BISHAL** **EP-I**

**14.09.2026**

**JAISHANKAR-BRICS**

External Affairs Minister Dr S Jaishankar today lauded the successful conclusion of BRICS Summit 2026 in New Delhi saying that the world saw the strong convening power of India as most of the heads of state were present to represent their countries. Talking to the media, Dr Jaishankar said that it is important to recognize that this BRICS summit was taking place in a very polarized world, where there are two major conflicts and very strong opinions and interests. He said that all countries were able to get out a statement urging peace, security, stability, long-term understanding, the smooth flow of global trade, supply chains, energy, and of the protection of civilians and civilian infrastructure.

**BYTE - JAISHANKAR**

**https://x.com/ANI/status/2099461946097713229?s=20**

Dr Jaishankar informed that there were 32 delegations that had come from 11 member states, 10 partner states , four regional organizations and seven international organizations. He said, even in the midst of this polarization, a consensus was forged that on the toughest issue of the day, which was West Asia conflict.

**BYTE - JAISHANKAR**

**https://x.com/ANI/status/2099461946097713229?s=20**

The Minister stated that the BRICS countries were very clear that any act of terrorism is a criminal act, and it also explicitly recognized the unacceptability of the Pahalgam attack. Condemning the terrorism, Dr

Jaishankar said that BRICS emphasized zero tolerance for terrorism, and rejected double standards in countering it.

**BYTE- JAISHANKAR**

**https://x.com/ANI/status/2099462860099527030?s=20**

**<><>AKSHIT/1848**

**BISHAL EP-I**

**14.09.2026**

**NASHA MUKT BHARAT- SOCIAL JUSTICE**

The Ministry of Social Justice and Empowerment today informed that as on date, the Naya Bharat, Nasha Mukt Bharat campaign has reached more than 34.54 crore citizens. These include over 13.70 crore youth and 10.64 crore women. Secretary of the Ministry Sudhansh Pant said that more than 1 lakh 67 thousand Lakh Nasha Mukti Mitras have also joined the campaign to strengthen community participation. He added that over 31.40 lakh awareness and outreach activities were conducted across the country. Mr Pant said that the Ministry aims to mobilise more than 10 Crore citizens through both physical and online participation to undertake the National Mass Pledge Against Drug Abuse. He said that the National Level Mass Pledge is scheduled to be held by the end of this month to mark the 6th anniversary of the Nasha Mukt Bharat Abhiyaan.

**SHIVANG/ANUPAM/1930 HRS**